న్యూస్ వార్
వార్తా పత్రిక

# ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజు రాయితీ కల్పించండి



**చండూరు జులై 6 (న్యూస్ వార్)**

జర్నలిస్టు పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఫీజు రాయితీ కల్పించాలని ఐజ యు నల్గొండ జిల్లా పిలుపుమేరకు చండూరు మండల కేంద్రంలో ఎంఈఓ కార్యాలయంలో సంబంధిత అధికారికి ఐజేయు జిల్లా సహాయ కార్యదర్శులు మరియు స్మాల్ అండ్ మీడియం పేపర్ జిల్లా కార్యదర్శులు అయిన నటవ. కృష్ణారావు ఎడిటర్ ( న్యూస్ వార్) ఎండి. ఎజాసోద్దీన్ ఎడిటర్ (ప్రజాశాంతి) లు వినతిపత్రం సమర్పించారు.

# మునుగోడు నియోజకవర్గ ప్రజల సమస్యలపై దృష్టి సారించండి

## సబితా ఇంద్రారెడ్డికి ఇఎల్వి భాస్కర్ వినతి



**ఇబ్రహీంపట్నం జూలై 6 (న్యూస్ వార్)**

సామాజిక కార్యకర్త ఇ.ఎల్.వి. భాస్కర్ నేడు మాజీ మంత్రి మహేశ్వరం శాసనసభ్యురాలు శ్రీమతి సబితా ఇంద్రారెడ్డిని కలిసి ఆమె ప్రాతినిధ్యం వహిస్తున్న మహేశ్వరం నియోజకవర్గం పరిధిలో అత్యధిక సంఖ్యలో మునుగోడు నియోజకవర్గ ప్రజలు నివసిస్తున్నారని వీరు స్థానికులు కాకపోవడంతో అనేక సమస్యలను ఎదుర్కొంటూ తమ సమస్యల పరిష్కారం కోసం ఎవరిని కలుసుకోవాలో కూడా తెలియక అనేక ఇబ్బందులు పడుతున్నారని. కాబట్టి వారి సమస్యలపై స్పందించి పరిష్కరించాలని ఇ.ఎల్.వి. భాస్కర్ శ్రీమతి సబితా ఇంద్రారెడ్డికి విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి గారు, మహేశ్వర నియోజకవర్గం లో ఉన్న మునుగోడు నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలియజేశారు.

# ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దుదాం

## మల్లారెడ్డిగూడెం యంగ్ స్టార్ యూత్

**చౌటుప్పల్ జూలై 6 (న్యూస్ వార్)**

మల్లారెడ్డిగూడెశీ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను ప్రవైట్ స్కూల్స్ కు ధీటుగా అభివృద్ధి చేసుకోవటానికి గుత్తా శ్రీకాంత రెడ్డి , గంట నవీన్ సహకారంతో యంగ్ స్టార్ యూత్ సభ్యులు ఉపాధ్యాయులను కలిసి విద్య, ఆటలు, సంస్కృతి కార్యాక్రమాల గురించి మాట్లాడి,పిల్లల ఆటల కోసం అట వస్తువులు (బ్యాట్స్, రింగ్ బాల్, స్కిప్పింగ్, చెస్, షటిల్ కిట్ ) అందించడం జరిగింది ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం యంగ్ స్టార్ యాత్ తరుపున తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఉపాధ్యాయులకు తెలియచేశారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రవైట్ పాఠశాలకు పంపి డబ్బులు వృధా చేసుకోకుండా,అర్హత అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్న ప్రభుత్వ పాఠశాలకి పంపించాలని, ప్రభుత్వ పాఠశాలని ఉపయోగించుకోవడం అభివృద్ధి చేసుకోవటం. మనందరి బాధ్యత అని అన్నారు. ఈకార్యక్రమంలో గుత్తా శ్రీకాంతరెడ్డి, గంట నవీన్, బాతరాజు లాలూ ప్రసాద్, ఐతరాజు వెంకటేష్,దొంతరగోని చంటి,గుండ్లపల్లి శివ, పందులనాగరాజు,పందుల మహేష్, జినుకల కిషన్, పాల్గొన్నారు.



# సమయపాలన పాటించని ప్రభుత్వ ఉపాధ్యాయులు - రోడ్డుపైన విద్యార్థులు

**చౌటుప్పల్ జూలై 6 (న్యూస్ వార్)**

మున్సిపాలిటీ పరిధిలోని ఎంఈఓ కార్యాలయ ఆవరణలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు సమయపాలన పాటించకపోవడం విధుల నిర్వహణ లో తీవ్ర నిర్లక్ష్యం వహించడం పట్ల బిఆర్ ఎస్ సి వి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు నలపరాజు రమేష్ జిల్లా విద్యా అధికారులకు ఫిర్యాదు చేశారు. సమయపాలన పాటించకుండా వ్యవహరించడం పాఠశాలను ఆలస్యంగా తెరవడంతో చిన్నారులు ప్రతిరోజూ పాఠశాల బయట, ప్రధాన రహదారిపై వేచి ఉండాల్సిన పరిస్థితి ఉపాధ్యాయులు హైదరాబాద్ నుండి వచ్చి పాఠశాల తెరిచేంతవరకు విద్యార్థులు రోడ్డుపైనే నిలబడి ఉండటం వల్ల రోడ్డుపై తిరిగే వాహనాల మధ్య భయాందోళనలకు గురవుతున్నారని. ఇది విద్యార్థుల భద్రతకు తీవ్ర ముప్పుగా మారుతుందని . పాఠశాల ఆవరణలోనే ఎంఈఓ కార్యాలయం ఉన్నప్పటికిని ఉపాధ్యాయుల నిర్లక్ష్య వైఖరి ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది అని అన్నారు ఈ ఘటనపై జిల్లా విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులపై, అలాగే సంబంధిత ఎంఈఓపై తగిన విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని బిఆర్ ఎస్ సి వి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు నలపరాజు రమేష్ డిమాండ్ చేశారు వారితో పాటు మునుగోడు నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి ఒంటెద్దు లింగస్వామి, నాయకులు నోముల సుకుమార్ రెడ్డి, గంగాదేవి శివ, ఉదారి రాకేష్, ఎండీ అత్తు తదితరులు ఉన్నారు.



# నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై వెంటనే చర్యలు తీసుకోవాలి.

**భువనగిరి జూలై 6 (న్యూస్ వార్)**

చౌటుప్పల్‌లో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో అఖిలపక్ష విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించామని మునుగోడు నియోజకవర్గ బిఆర్ఎస్ వి అధ్యక్షులు నలపరాజు రమేష్ తెలియజేశారు ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై కూడ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలియజేస్తూ
విద్యార్థుల భవిష్యత్తు కోసం మా పోరాటం కొనసాగుతుందని అన్నారు.



# చండూరు చేనేత ఎన్నికల్లో వింత పొత్తుల రాజకీయం

**చండూర్ జులై 6 (న్యూస్ వార్)**

చేనేత సహకార సంఘం ఎలక్షన్లో రాజకీయం వింత మలుపులు తిరుగుతుంది రాజకీయపార్టీ రహితంగా జరుగుతున్న ఎలక్షన్లు అయినప్పటికీ అంతర్లీనంగా రాజకీయ పార్టీల పెద్దల కనుసన్నల్లోనే ఎలక్షన్లకు సంబంధించిన తతంగం అంతా నడవడం సర్వసాధారణం అదే కోవలోనే చండూరు చేనేత సహకార సంఘం ఎలక్షన్లో రాజకీయం పావులు కదుపుతుంది. ఈరోజుతో నామినేషన్ల ఉపసంహరణ సమయం ముగియడంతో చైర్మన్ అభ్యర్థితో కూడిన పాలక మండలి సభ్యులను నిర్ధారించే కార్యక్రమం మొదలైంది కార్యక్రమంలో చండూరు చేనేత సహకార సంఘం చైర్మన్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని మాత్రం ఎంపిక చేసి మిగతా ప్యానల్ సభ్యులను బిఆర్ఎస్, బిజెపిల నుంచి ఎన్నిక చేసి వింత పొత్తులకు స్థానిక కాంగ్రెస్ నాయకత్వం తరులేపిందని డైరెక్టర్లుగా నామినేషన్ దాఖలు చేసిన మిగతా ఆశావాహులు వాపోతున్నారు కాంగ్రెస్ పార్టీలోనే అర్హులైన తాముండగా ఇతర పార్టీల నుంచి అభ్యర్థులను అరువు తెచ్చుకోవడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే మంత్రి రేసులో ఉన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ మున్సిపల్ చైర్మన్ ఉన్న ప్రాంతంలో జరిగే ఎలక్షన్లకు కాంగ్రెస్ పార్టీలో డైరెక్టర్లు దొరకరా ఇతర పార్టీలోంచి అరువు తీసుకొచ్చుకోవాల్సిన అవసరమేంటి అని వారు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీనే నమ్ముకుని ఎమ్మెల్యే ఎలక్షన్లో మున్సిపల్ చైర్మన్ ఎలక్షన్లో పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేసిన తమకు పోటీ చేసేందుకు అభ్యర్థులుగా అవకాశం ఇవ్వకపోవడం వల్ల , వారు అందరూ కలిసి పోటీ ప్యానెల్ గా ఎలక్షన్లకు వెళు తున్నట్లు తెలుస్తుంది.

# మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను వేగవంతం చేయాలి: కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

న్యూఢిల్లీలో నేషనల్ హైవేస్ లాజిస్టిక్స్ మేనేజ్మెంట్ లిమిటెడ్ కు సంబంధించిన ప్రాజెక్టుల పురోగతిపై కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దేశవ్యాప్తంగా అభివృద్ధి చేస్తున్న మల్టీ మోడల్ లాజిస్టిక్స్ పార్కులు, రోప్ వేలు, ఇంటర్ మోడల్ స్టేషన్లు, రహదారి పక్కన కల్పిస్తున్న ప్రయాణికుల సదుపాయాల నిర్మాణ పురోగతిని ఆయన అంచనా వేశారు. ఈ ప్రాజెక్టులన్నింటినీ ఎట్టి పరిస్థితుల్లోనూ త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్తుకు అవసరమైన సమీకృత రవాణా వ్యవస్థను నిర్మించడంలో ఈ ప్రాజెక్టులు ఎంతో వ్యూహాత్మకమైనవని, అత్యంత కీలకమైనవని మంత్రి నొక్కిచెప్పారు. ఈ సరికొత్త మౌలిక సదుపాయాల ద్వారా రవాణా కనెక్టివిటీ బలోపేతం కావడంతో పాటు, కొత్త ఆర్థిక అవకాశాలు అందుబాటులోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు. దీనివల్ల దేశంలో సమతుల్య ప్రాంతీయ అభివృద్ధి జరుగుతుందని, తద్వారా భారతదేశ రవాణా రంగంలో పోటీతత్వం మరింత పెరుగుతుందని మంత్రి వివరించారు. ప్రాజెక్టుల అమలులో ఎదురవుతున్న ప్రధాన సవాళ్లను గడ్కరీ ఈ సందర్భంగా సమీక్షించారు. ప్రాజెక్టుల నిర్మాణంలో ఉన్న అడ్డంకులను ప్రాధాన్యతా క్రమంలో వెంటనే పరిష్కరించి, పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులందరినీ ఆయన ఆదేశించారు. ఈ ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయడం వల్ల రవాణా సామర్థ్యం మెరుగుపడటమే కాకుండా, రవాణా ఖర్చులు గణనీయంగా తగ్గుతాయన్నారు. ప్రయాణికులకు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని, ఇది వికసిత్ భారత్, ఆత్మనిర్భర్ భారత్ ఆశయ సాధనకు మరింతగా దోహదపడుతుందని మంత్రి నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు.



Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,